క్షీణిస్తూ ఎక్కు తనని బాధించిన దృశ్యాన్ని పోల్చుకొని తిరిగి చూశాడు రంగనాథం. విడిపోయున్న అస్థిపంజరమైలా నవ్వుకొని ఓ నవ్వు నవ్వింది రైలు. దీర్ఘంగా నిట్టూరుస్తూ ముందుకు కదిలాడు రంగనాథం.

జేబులోని చిల్లరను మరొక్కమారు లెక్కపెట్టుకొన్నాడు. పదిహేను రూపాయలు. అన్నీ అర్ధరూపాయి బిళ్లలు. మరీ బరువుగా తోచసాగింది. సగం నాణేలు గుప్పిటలోనికి తీసుకొని ప్రక్క జేబులోనికి మార్చాడు. కొంచెం తేలికయినట్లనిపించింది. తన ఒపికను తెచ్చి గొంతుగా టిక్కెట్టు కౌంటర్ వైపు సాగిపోయాడు.

'విశాఖపట్నానికి రైలెప్పుడు, బాబూ?' టికెట్టు కలెక్టరు నడిగాడు రంగనాథం.

'రాత్రి ఒంటి గంటకు.'

'టికెట్లిచ్చేది ఎక్కడ, బాబూ?' ప్రశ్నంగా అడిగాడు.

'అదిగో. . . అక్కడ.' అతను చూపించినవైపు వెళ్లాడు.

బుకింగ్ ఆఫీసు మూసి ఉన్నారు. 'రైలు రావడానికి గంటో గంటన్నరో ముందు మాత్రమే టికెట్లు ఇస్తారట.' పక్కనున్న అతను నెవరో అన్నాడు.

అంతవరకూ ఆశ్రయం కోసం చుట్టూ చూశాడు రంగనాథం. ఎక్కడా ఖాళీగా లేదు. ఊరిలోని వారందరూ అక్కడే సంసారం పెట్టినట్టు కిటకిట లాడుతోంది స్టేషన్.

రంగనాథం కడుపులో ఆకలి దహించి వేస్తోంది. 'ఖాళంలేదు. . . ఇలాగే ఉంటే ఊరు చేరలేనేమో?' అతని కళ్లలో భయం నిండుకొంది. 'విశాఖపట్నం చేరకపోతే. . . రాఘవరెడ్డిని చూడలేను.' ఆ ఆలోచనను కూడా భరించలేకపోయాడు రంగనాథం. 'తప్పదు, అతన్ని చూడాలి. అతనికి సుభద్ర కనిపించిందేమో తెలుసుకోవాలి. అంతవరకూ తను బ్రతకాలి' అనుకొన్నాడు. భారంగా అడుగులు వేస్తూ తన ఎముకల పిడ్డ శరీరాన్ని ముందుకు కదిలించాడు.

పక్కజేబులోనుండి ఒక అర్ధరూపాయి బిళ్లను తీసుకొని చేతిలో గట్టిగా పట్టుకొన్నాడు రంగనాథం. స్టేషనుకు ఎదురుగా టీ అంగళ్లు వరుసగా ఉన్నాయి. ఓ అంగట్లోకి వెళ్లి బల్లమీద కూర్చున్నాడు. నలుగురైదుగురు కుర్రాళ్ళు టీ తాగుతున్నారు. బాయిలర్ దగ్గర ఎవ్వరూ లేనట్టుంది.

'ఒరే, సీతాపతీ! ఎక్కడ చచ్చావురా? టీ కోసం ఎవరో వచ్చారు చూడు.' ఓ అబ్బాయి నవ్వుతున్న సిగరెట్టు కొట్టు నుండి పిలిపించింది.

రంగనాథానికి ఆ గొంతు ఎరిగిన దానిలా తోచింది. తల ఎత్తుకు తిప్పి చూశాడు. నల్లని ముతక చీరతో ఆమె అటు తిరిగి చూస్తూంది. వయసు నలభై మీదనే ఉండవచ్చుననిపించింది.

జారిపోతున్న నిక్కర్ని ఎడంచేత్తో పైకి లాక్కుంటూ పొగలు గక్కుతున్న టీని బల్లమీద శబ్దమయ్యేలా పెడుతూ, 'టీ' అన్నాడు సీతాపతి.

రంగనాథం పాడిపంట చూశాడు. ముద్దొచ్చేలా ఉన్నాడు.

'సీతాపతీ!' చిన్నగా పిలిచాడు రంగనాథం.

ఉన్నపళంగా వెనక్కు తిరిగాడు సీతాపతి, తన పేరు ఇతని కెట్లా తెలుసా అని.

దగ్గరగా రమ్మన్నట్లు తల ఊపాడు రంగనాథం.

ఏమిటో చెప్పమన్నట్లు బల్లమీద రెండు మోచేతులూ ఆన్చి రంగనాథం కళ్లలోకి చూశాడు సీతాపతి.

'ఈ హోటల్లు నీదేనా?' అన్నాడు రంగనాథం.

వాడోమారు రంగనాథం వైపు జాలిగా, సీరియస్‌గా చూసి జేబులోనుండి నాలుగు మడతలు పెట్టిన పచ్చరంగు చేతిరుమాలను పైకి తీశాడు. ముక్కూ మొహమూ తీరిగ్గా తుడుచుకొని, 'కాదు. . . ఏ కొంటుకూ?' అన్నాడు. రంగనాథం తబ్బిబ్బయ్యాడు. ఏం చెప్పాలో తోచలేదు.

ఇంతలో పొరుగు బల్లమీద కూర్చున్న కుర్రాడు, 'అట్లా చూడు, తాతా. అక్కడ సిగరెట్టు ఇస్తోందే— ఆమెదే ఈ అంగడి.' పెద్దబ్బాయికి కన్ను కొడి ఏదో చెప్పిన టీపొడి పోజు పెట్టాడు.

'నా అమ్మా?'

'ఏం తెలివోడివి నీతో ఎందుకు మాట్లాడేది' అన్నట్లు 'కాదు' అని ఓ మారు గట్టిగా అరిచి చక్కా పోయాడు బాయిలర్ దగ్గరికి సీతాపతి.

రంగనాథం నవ్వుకొంటూ మళ్లీ ఆమె వైపు చూశాడు. ఎవరికో చిల్లర లెక్కపెట్టి ఇస్తూంది. రంగనాథం హృదయంలో జ్ఞాపకాల పురుగులు ముసురుకొన్నాయి. ఎవ రామె? ఎంతో పరిచయమున్నదిగా కనిపిస్తూంది. గబగబా టీ తాగి గ్లాసు బల్లమీద పెట్టి చేతిలోని అర్ధరూపాయిని సీతాపతి వైపు చాపాడు. వాడికి ఒళ్లు మండింది. సుప్తమహర్షులు చెప్పుకున్న విద్యార్థిని టీచర్ చూసినట్టు చూస్తూ 'ఇక్కడ కాదు అక్కడ ఇవ్వాలి' అన్నాడు సిగరెట్టు కొట్టువైపు చూపిస్తూ. రంగనాథం అటు నడిచాడు.

'ఏం తీసుకున్నారు?'

'టీ.' అర్ధరూపాయి అందించేటప్పుడు అతని దృష్టి సీతాపతి ఎవరు నుండీ.

'ఇరవై అయిదు . . . ముప్పై . . . నలభై . . . తీసుకోండి.' ఆమె చిల్లర లెక్కపెట్టి ఇచ్చింది.

రంగనాథం లెక్కపెడుతున్నాడు. లెక్కపెడుతూ ఆమెను గుర్తించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు. 'పది . . . పదిహేను . . . నలభై . . . అయిదు . . . పదిహేను . . . నలభై . . . ఇరవై అయిదూ . . .

'ఏమండీ . . . మీరు . . . మిమ్మల్ని ఎక్కడో . . . మీ పేరు రంగనాథం . . . నాన్నా!'

రంగనాథం చేతిలోని పైసలు గల గలా కింద పడి గలగలమని నవ్వాయి.

రంగనాథం కళ్లలో పొంగిన కన్నీళ్లు నిలిచాయి.

రంగనాథం కళ్లు ఆమెనే చూస్తున్నాయి.

రంగనాథం కళ్లలోని నీళ్లు ఆమెను చూడనియ్యడం లేదు.

''నాన్నా . . . మీరు . . . మీరేనా . . . నన్నాళ్లకు!' తమాయించుకొంది ఆమె.

'సుభద్రా!' రంగనాథం గొంతు అతి కష్టం మీద పలికింది.

'లోనికి పదండి, నాన్నా . . . ఒరేయ్, సీతాపతీ! కాస్సేపు ఇక్కడ చూస్తూ కూర్చో . . . ఇటు పదండి, నాన్నా.' లోనికి దారి తీసింది సుభద్ర. మౌనంగా అనుసరించాడు రంగనాథం.

'సుభద్రా! ముందీ ప్రశ్నకు సమాధానం చెప్పు. రాఘవరెడ్డి ఇక్కడ నీ కంటపడినాడా?' రంగనాథం ప్రశ్నకు సుభద్ర జవాబివ్వలేదు.

రంగనాథం మళ్లీ అడిగాడు: 'చెప్పమ్మా సుభద్రా . . . ఆయన నీకేమి తెలుసో ఒకసారి చూస్తేగాని నాకు స్థిమితంగా ఉండదు.'

'మొదటి మారు పోరపాటున గాజు పెంకును అపురూపంగా చేతుల్లోకి తీసుకొన్నాను. తీసుకోవడమే కాక, దానిని మించిన విలువైనది లేదని మురిసిపోయాను. దాని అసలు విలువను తెలుసుకొని మళ్లీ దాన్ని గుర్తించవలసిన అవసరం నాకు కలగలేదు, నాన్నా. అయినా ఎవరో తెలియకుండా నాకు తెలియదు.'

ఆమాటు వినిపించగానే కదిలిపోయాడు.

రంగనాథం నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ, 'నువ్వు నాతో వచ్చెయ్యమ్మా. రాఘవరెడ్డి గురించి కాలు నీ కోసం కాకపోయినా నా బిడ్డకోసం తెలుసుకొని రావాలి. మళ్లీ రెండు మూడు రోజుల్లో వస్తాను' అన్నాడు.

'మిమ్మల్ని వారించే అధికారం నాకు లేదు . . . మీ ఇష్టం, నాన్నా . . . రేపు ఒక రోజు ఆగండి . . . సుధాకర్ వస్తాడు. చూసి వెళుదురుగాని.'


'సుధాకర్ ఎవరమ్మా?'

'నేను బ్రతికి ఉండటానికి కారణం. నా కొడుకు.'

'సుభద్రా!' రంగనాథం కళ్లు ఆనంద పూరితాలయ్యాయి.

రంగనాథం ఏదో నిశ్చయానికి వచ్చిన వాడివలె పైకి లేస్తూ, 'రేపు సాయంత్రం బండికే తిరిగి వస్తానమ్మా . . . ఇప్పుడు వెళ్లనీ' అన్నాడు.

సుభద్ర లోపలి కెళ్లి వంద రూపాయలు తీసుకొచ్చి రంగనాథం చేతిలో పెడుతూ, 'కాదనకండి, నాన్నా . . . మీరు తిరిగి వచ్చెయ్యాలి' అన్నది.




ఇది అశోకుని పుర్రెనండి!
ఆ మరి అంత చిన్నగా ఉందెందుకండీ!
అది ఆయన చిన్నప్పటి దండి.

తన పుస్తకాలు నోట్సు పై పేకమాట్లూ, పెన్సిళ్ళు పేకమారా చూపి వాటిని పక్కా చేయితో పెట్టుకొని పోవటంగా అయిటికి అడుగు పెట్టాడు.

అతడు కనిపించినంతమేరా చూస్తూ నిలుచుంది పిళ్ళడు.

* * *

రాఘవరెడ్డి ఖరీదైన కళ్ళజోడును ఖరీదైన పట్టుగుడ్డతో మెల్లిగా తుడిచి, ఖరీదైన సాలుపర్సులో పెట్టి, ఖరీదైన సిగరెట్టు ముట్టించి, గాలిలోనికి రింగులు వదులుతూ, ఎదురుగా సోఫాలో కూర్చున్న కుమారస్వామి ఆనారం ఎటు వైపు పోతో వనగా చూశాడు.

అతని ప్రయత్నమంతా తన కొడుకు పెట్టుబట్టి తియ్యదలుచుకొన్న సినిమా కోసం ఓ కథను టూకీగా చెప్పటం.

"చూడు, జాన్ ... నువ్వు ఓ రచయితవు. అంతో ఇంతో పేరు సంపాదించుకొన్నావు. కాబట్టి నేను కథగా ఏమి చెప్పాలనుకొంటున్నానో ఊటిగా గ్రాస్ప్ చెయ్యగలవు. అందుకే నేను అన్నీ విప్పిచెప్పదలుచుకోలేదు. ఐడియా మాత్రం ఇస్తాను. దాన్ని నువ్వే డెవలప్ చేసుకో.

ఈ కథలో పాత్రలు మూడు. అంతే ముఖ్యమైనవి. కథవంతా ఈ ముగ్గురి చుట్టూ అల్లుకురావాలి. అదంతా నీ ఊహకు వదిలేస్తున్నాను.

నేను చెప్పదలుచుకొన్న దేమిటో తొందరగా ముగించేస్తాను."

రాఘవరెడ్డి మరింత వెనక్కు వాలి కళ్ళు మూసుకొని సిగరెట్టు పీలుస్తూ చెప్ప నారంభించాడు.

"అదో మధ్యరకపు పట్టణం. నవీన నాగరికతను అస్తవ్యస్తంగానైనా ఆచరణలో పెట్టగల జనాభా దాదాపు రెండు లక్షలు ఉండవచ్చు. ఆ ఊర్లో ఉన్న లక్షాధికారుల సంఖ్య పదుల్లోనే ఉంటుంది. ఈ కథ హీరో ఆ లక్షాధికారుల్లో ఒకరి కొడుకు.

హీరోకు వది అయిన పేరు నువ్వే ఆలోచించి పెట్టుకో. ప్రస్తుతం చెప్పేటప్పుడు నా పేరే ఉపయోగిస్తాను. ఎందుకంటే, పాత్రను మానసికంగా పూర్తిగా అనుభవిస్తేనే కాని కథలో రియాలిటీ చూపించలేను.



హీరో రాఘవరెడ్డి పేరు ఆ ఊర్లో పదిహేనుకు మించి వయసున్న వాళ్ళందరికీ సామాన్యంగా తెలిసే ఉంటుంది. లక్షాధికారి కొడుకు కావడం దానికి కారణం కాదు.

దేశంలోని యువ శక్తికి చక్కని ఉదాహరణ రాఘవ రెడ్డి. అతడు చదివిన చదువు వ్యర్థం కాలేదు. దేశంలోని పరిస్థితులన్నీ చక్కగా అర్థం చేసుకొన్నాడు. ధనికస్వాములు సామాన్యులకు చేసే అన్యాయాలన్నిటినీ ఆకళింపు చేసుకొన్నాడు. అన్యాయాన్ని మనసా వాచా తీవ్రంగా నిరసించి, దాన్ని సమూలంగా పెకలించివేస్తానని కంకణం కట్టుకొన్నాడు.

అతని ఊహలన్నీ కార్యరూపంలోకి వచ్చాయి. అతని పేరు మీదుగా ఎన్నో పాఠశాలలూ, అనాథ శరణాలయాలూ వెలిశాయి. అతడు వీటి రెండిటికీ రక్షణ కల్పించాడు.

మొత్తంమీద ఆ పట్టణంలోని యువకులు దాదాపు అందరూ ఒక త్రాటి మీద నిలబడి మరో ప్రపంచాన్ని సృష్టిస్తామని ముందుకొచ్చారంటే దానికి రాఘవరెడ్డిని అభినందించక తప్పదు.

బాల్య వివాహాల నెన్నిటినో రాఘవరెడ్డి సంఘంలోని యువకులు బలవంతంగా ఆపించారు. వాళ్ళలో కట్నాలు తీసుకోకుండా కొందరు విధవల్ని కొందరు పెళ్ళిళ్ళు చేసుకొన్నారు. ఒకరిద్దరు ధైర్యంగా అనాథలైన వికలాంగుల్ని పైతం జీవితాంతం భరించి ఎన్నో లాంటి వాళ్ళ జీవితాల్ని రసవాదితం చేస్తామని ముందుకొచ్చారు.

— నీలిమాదేవి

...ల్కాల జీవితం కొద్ది కొద్దిగా తెరమరుగు జరగడం ప్రారంభించింది. మిత్రులు కూడా అతనికి తీరిక లేదని సరిపెట్టుకొన్నారే కాని, అతన్ని అపార్థం చేసుకోలేదు.

సుమిత్రాదేవికి బంగారు కలలాంటి జీవితం లభించింది. ఆమె అను అనుభవిస్తున్న ఆ కల లాంటి జీవితపు అంచుకు ఎప్పుడూ జరగ దలుచుకోలేదు. ఏ చిన్న సవ్వడికైనా తన మీద చేసిన కల కరిగి పోతుందేమోనని అనుక్షణమూ జాగ్రత్త వహించసాగింది.

రాఘవరెడ్డి తన స్థితిని గుర్తించటానికి మరో నాలుగు నెలలు పట్టాయి. అతని బుద్ధి క్రమక్రమంగా సుమిత్రాదేవి అంటే గంగిరెద్దు అన్న భావాన్ని ఏర్పరుచుకో సాగింది. ప్రిస్టేజ్ అనే పదానికి తన డిక్షనరీలో ఉన్న అర్థాన్ని కొద్ది కొద్దిగా మార్చుకొన్నాడు.

తానింకా మూడు పదుల దగ్గరకైనా చేరని యువకుడు. ముందెంతో జీవితం అనుభవించడానికి మిగిలి ఉంది. ఈ సుమిత్రాదేవితో ఆ జీవితాన్ని ఊహించుకోలేకపోయాడు రాఘవరెడ్డి.

గడిచే ప్రతి రోజూ అతనిలో సుమిత్రాదేవి మీద ఏహ్యభావాన్ని శక్తివంచన లేకుండా వృద్ధిచేస్తూ గడవసాగింది.

అతనిలో వస్తున్న ఈ మార్పును పసికట్టలేకపోవడానికి సుమిత్రాదేవి తెలివి లేని దేమీ కాదు.

అయితే, అతనికి తన మీద ఏర్పడుతున్న అసహ్యభావాన్ని మొదట్లో తక్కువగా అంచనా వేసుకొంది.

ఈ వారంలో నా ఎదుటనే నా గురించి ఎన్ని మాటలు అసహ్యంగా మాట్లాడాడు, ఎన్నిమార్లు కొట్టడానికి చెయ్యెత్తాడు అని మొదట్లో లెక్క పెట్టిన సుమిత్రాదేవికి గంటగంటకీ లెక్కపెట్టవలసిన అవసరం వచ్చింది. అతని జీవితంలో తన పాత్రకిక ప్రయోజనం లేదని పూర్తిగా ఒక నిర్ణయానికొచ్చింది సుమిత్రాదేవి.

ఒక రోజు రాత్రి అతని జీవితంనుండి తను వైదొలగే నిర్ణయాన్ని స్పష్టపరుస్తూ ఓ ఉత్తరం వ్రాసిపెట్టి అర్ధరాత్రికి ఇల్లు వదిలిపెట్టడానికి సిద్ధపడింది సుమిత్రాదేవి.

ఆ రాత్రే ... పదకొండు గంటల ప్రాంతంలో రాఘవరెడ్డి తన గదిలో సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు. విస్కీ బాటిల్‌లో పందెం కట్టి ఒక్కటి అయినా పూర్తి చెయ్యకుండానే చిత్తుగా ఓడిపోయి కసిగా సిగరెట్ వెలిగించి ఆలోచిస్తున్నాడు.

ఒక క్షణం అతని ఎర్రని కళ్ళను మరింత మెరిపించింది. అతని ముఖంలో [illegible] కనిపించింది. రెండు పెట్టెలకైనా గోచుకొని సిగరెట్టును జాయింటిలితో కసిగా నలిపి పైకి లేచాడు.

మూడు రెండు నెలలనుండి అడుగు పెట్టని సుమిత్రాదేవి గదిలోనికి అడుగు పెట్టాడు రాఘవరెడ్డి.

సుమిత్రాదేవి దిండు మీదికి తలను వాల్చి కాళ్ళు వేల మీద జార్చి కప్పుమీదు తలను పెట్టి నిద్రపోతూంది.

రాఘవరెడ్డి అడుగుల సవ్వడి అతడికే స్పష్టంగా వినిపించడం లేదు.

అతడు సుమిత్రాదేవి మీదకు వంగాడు. ఆమెకు అతి దగ్గరగా మధ్య మంగళసూత్రమైనా దూరడానికి స్థలం లేనంత దగ్గరగా జరిగాడు. అతని రెండు చేతులూ అతని నిశ్చయానికి అనుగుణంగా ఆమె కంఠాన్ని కౌగిలించడానికి ముందుకు వచ్చాయి.

సుమిత్రాదేవికి కలత నిద్దరే అయినా మెలకువ రాలేదు.

అతని చేతులు ఆమె కంఠాన్ని మెల్లగా నొక్కుతున్నప్పుడు మాత్రం మెలకువ వచ్చినా పరిస్థితిని అర్థం చేసుకోలేదు.

రాఘవరెడ్డి చేతులతోనే ఆమె కంఠాన్ని తుంచివెయ్యడానికి శక్తినంతా ప్రయోగించడం మొదలుపెట్టినప్పుడే సుమిత్రాదేవి పరిస్థితి అర్థం చేసుకొంది.

ఆమె పెనుగులాడింది. ప్రాణాన్ని నిలుపుకోవడానికి తన కున్న బలాన్ని సర్వమూ ఉపయోగిస్తూ పెనుగులాడింది.

రాఘవరెడ్డి ఆలస్యం చెయ్యాలనుకో లేదు.

కానీ, ఆలస్యం చేశాడు.

ఆమె గిలగిలా తన్నుకోవడం చూసి అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదుర్కొన్నవాడు కాదు కాబట్టి ఆలస్యం చేశాడు.


ఆమె ఊపిరి పీల్చుకొంది. ఆయాసంతో వగరుస్తూ రాఘవరెడ్డిని తీక్షణంగా చూసింది. రాఘవరెడ్డి మనస్సు కలుక్కుమంది.

'బూచ్!' ఆమె పెదవులు అన్న స్పష్టంగా పలికాయి. నిశ్శబ్దంగా ఉన్న రాతిరిలో హఠాత్తుగా వేయి పిడుగులు ఒక్కసారిగా పడ్డాయి.

రాఘవరెడ్డి ఆమె వంక చూస్తున్నాడు. చూస్తున్నాడన్న మాటేకాని, అతనికి జరుగుతున్న దంతా వాస్తవమని నమ్మకం కలగలేదు.

ఇంతవరకూ మాట్లాడింది ఎవరు ... సుమిత్రాదేవా? ! నమ్మకం కలగలేదు... నమ్మకం కలగకపోవడానికి అక్కడింకెవ్వరూ లేరు ... ఎదురుగా ఆమె ... ఇటు తను ... అంతే ... మరి ఇదెలా సంభవించింది? ఆమె మాట్లాడగలదా?

అలానాలుగు ప్రశ్నించగానే [illegible] వచ్చేవరకు ఆమె గదిని దాటడానికి వాకిట గడపలు మాత్రమే వెయ్యాలి.



# కీ. శే. ఘంటసాల వేంకటేశ్వరరావు

ప్రముఖ నేపథ్యగాయకుడు, సినీ చిత్ర సంగీత సార్వభౌముడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ఫిబ్రవరి 11, మధ్యాహ్నం 'ఒంటి గంటకు పరమ పదించారు. శ్రీ ఘంటసాల కొంత కాలంగా అస్వస్థతగా ఉంటూ, చివరకు గుండె జబ్బుకు గురైనారు. 50 ఏండ్లకే నూరేళ్ళు నిండిన ఘంటసాల 1923 ఫిబ్రవరి 3 న కృష్ణా జిల్లా చౌటపల్లి గ్రామంలో జన్మించారు. వారిది సంగీత విద్వత్ కల వంశం. ఆయన తండ్రిగారు సంగీతంలో ప్రాజ్ఞులు. కాని, ఆన కుమారుడు ప్రాజ్ఞుడై, ఆసంత వాడు కాకముందే ఆయన కన్ను మూశారు. పితృహీనుడైన శ్రీ వెంకటేశ్వరరావు పదవ ఏటినుండి మేనమామ పోషణ బ్రతికాడు. అది అట్టే కాలం సాగలేదు. గుడివాడలో నాలుగవ ఫారం చదువు తుండగా శ్రీ కపిలవాయి రామనాథ శాస్త్రిగారి కంఠం విని ముగ్ధుడై, చదువుకు స్వస్తి చెప్పి ఆయన అంతేవాసి అయినాడు. ఆయనగారి నాటకాల కంపెనీలో చేరి, వేషాలు వేయ నారంభించాడు. తరవాత అదృష్టం మరొక మలుపు తిరగడంతో విజయనగరం వెళ్ళి మహారాజావారి సంగీత కళాశాలలో చేరారు. అక్కడ శిక్షణ పూర్తి అయే సమయంలోనే శ్రీ చిత్తూరు నాగయ్య గారి ఆహ్వానంపై మద్రాసు వచ్చి, సినిమారంగంలో ప్రవేశించారు. 'స్వర్గసీమ' చిత్రంలో శ్రీమతి పి. భానుమతి కంఠంతో కంఠం కలిపి, 'ఓహో నా రాజా' యుగళగానం చేశారు. ఆ తరవాత 27 సంవత్సరాల సినీ జీవిత కాలంలో పదివేల పాటలు పాడాడంటే ఆశ్చర్యంగా ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో చిత్రాలకు పడిగాను ఆయన పాటలు పాడారు. అనేక పద్యాలు, పాటలు గ్రామఫోను రికార్డుల కెక్కింది, తన కీర్తిని చిర స్థాయి చేసుకున్నారు. శ్రీ ఘంటసాల 125 చిత్రాలకు సంగీత సారథ్యం వహించడమేగాక, స్వయంగా రెండు చిత్రాలను నిర్మించారు. ఆయన సంగీత కృషికి బహూకృతిగా ప్రభుత్వం 'పద్మశ్రీ' అవార్డు ఇచ్చి సత్కరించింది. శ్రీ ఘంటసాల విదేశాలలో పర్యటించి, తెలుగువారి సంగీత సుధను అక్కడివారికి పంచిపెట్టారు. చక్కని గాత్ర మాధుర్యంతో ఆయన తనదైన బాణీని ఏర్పరుచుకుని అద్వితీయులైనారు. ఆయిదు పదులు నిండగానే అమరులైనారు. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు మృతికి మా సంతాపం తెలియజేస్తున్నాం. ★

'సుమిత్రా ... ఒక్క మాట ...'

'అవసరమా? !' ఆమె ఆగి వెనక్కు తిరగకుండానే ప్రశ్నించింది.

'నువ్వు ... ఇన్నాళ్ళ్లు ఇక్కడున్న సుమిత్రవేనా!'

'అవును.'

'ఇదెలా సంభవించింది? నువ్వు మూగ దానివి కావా?'

'ప్రశ్నకు సమాధానం నీకు చెప్ప వలసిన అవసరం నా కిప్పుడు కనిపించడం లేదు!'

ఆమె అడుగులు వేగంగా పడ్డాయి. వెనక్కు తిరిగి చూడకుండా ముందుకు నడిచిపోయింది.

రాఘవరెడ్డి ఉనున్న చోటునుండి అయిదు నిమిషాల దాకా కదలలేక పోయాడు.

అతనిలో చలనం మొదలయిన తరవాత గొంతు చించుకొని ఎంత గట్టిగా పిలిచినా ఆమె పలకలేదు. ఆ రాత్రి అతను నిద్ర పోలేదు.

ఆమె ఉన్న గదిని చిందరవందర చేశాడు. ఆమె బట్టల్ని చించి పోగులు పెట్టాడు. పుస్తకాల్ని విసిరి గది బయ టికి పారేశాడు. సాధ్యమైనంతవరకూ ఏ వస్తువునూ మునుపు ఉన్న స్థితిలో ఉంచలేదు.

మంచంమీద వెక్కరిస్తూ ఓ సలగని తెల్ల కాగితం కనిపించింది. దాని మీద 'రాఘవరెడ్డి గారికి' అన్న అక్షరాలు అతన్ని వెక్కిరించాయి. ఆత్రంగా దాన్ని అందుకొన్నాడు రాఘవరెడ్డి.

'రాఘవరెడ్డిగారికి,

ఇన్నాళ్ళ్లూ మీరు నన్నాదరించి నందుకు కృతజ్ఞతలు. మీ నుండి నేను కొన్ని విషయాల్ని దాచాను.

మీరందరూ అనుకొన్నట్టు నేను మూగదాన్ని కాను. నేను ఓ ముసలి తండ్రికి సర్వమూ అయిన కూతుర్ని. నా పేరు సుభద్ర.

మా నాన్న ఉన్న ఎకరం భూమినీ అమ్మి నన్ను చదివించాడు. చదివానే కానీ ఉద్యోగాన్ని సంపాదించుకోలేకపోయాను. తరవాత మా ఇద్దరికీ మిగిలిన ప్రశ్న నా పెళ్ళి. దానికి మా నాన్న పడని కష్టం లేదు. నా గురించి బాధపడని క్షణం లేదు. కళ్ళ ఎదుట ఉండే అలాగే క్రుంగి క్రుంగి చావడం భాయమనిపించింది. అత నా విధంగా చావడం నేనూ సహించలేక పోయాను. అందుకే అతన్ని వదిలిపెట్టి ఈ ఊరికి వచ్చాను. నా ఆలోచన ఇక్కడ ఏ చిన్న ఉద్యోగమైనా దొరక్కపోతుందా అని. కాని, అది కేవలం ఆశే అని తెలిసి వచ్చింది.

ఆకలితో చావబోయే దినాల్లో మూగ సుమిత్రననేనే అన్న పేరుతో మీ అనాథ శరణాలయాన్ని ఆశ్రయించాను. ఆ తరవాత ఏం జరిగిందో మీకు తెలుసు.

ఆత్మ సాక్షిగా చెబుతున్నాను. మీకు ద్రోహం చెయ్యాలన్న ఆలోచన నా కెప్పుడూ లేదు. అంతా కాకతాళీయంగా జరిగింది.

మొదట మీ ఆదర్శాల రంగుటద్దాల ద్వారా మీ లోపల మనిషిని చూడలేక పోయాను. చూసిన తరవాత ...

నా సహనం అంటూ అంతతో మూల పడిన తరవాతనే మీ జీవితంనుండి, బహుశా ఈ ప్రపంచం నుండి సెలవు తీసుకోవాలని నిర్ణయించుకొన్నాను.

మీ ఇష్టానికి అనుగుణంగా మీ జీవి తాన్ని మలుచుకోవడానికి వీలును కల్పించా అని సెలవు తీసుకుంటున్నాను.

—సుభద్ర.'

ఉత్తరం చదువుతున్న రాఘవరెడ్డి పంటితో నొక్కడం వల్ల అతని క్రింది పెదవి చిట్లి రక్తం కార్చింది.

ఆటు తరవాత అతను పిచ్చిగా ఇల్లంతా తిరిగెయ్యలేదు. జుట్టు పీక్కోలేదు.

గది అదంతా జాగ్రత్తగా వెదికాడు. బీరు వాలో పుస్తకాల అడుగున కొన్ని ఉత్త రాలు దొరికాయి. ఒక దానిలో సుభద్ర తండ్రి అడ్రెస్ దొరికింది.

రాఘవరెడ్డి నౌకర్లను పిలిచి ఆ గది లోని వస్తువులన్నిటినీ తీయించి పెరటిలో కుప్పగా వేయించి అగ్గి పెట్టించాడు. నలుగురు నౌకర్లను పిలిచి రైల్వే స్టేషనూ, బస్సుస్టాండూ వెదికి సుమిత్ర కనిపిస్తే లాక్కురమ్మని పంపించి తానూ కారు తీసుకొని బయలుదేరాడు.

రెండు రోజుల తరవాత రాఘవరెడ్డి తన ఊరికి రెండు వందల మైళ్ళ అవతల ఉన్న ఒక చిన్న పల్లెటూరులోని ఒక పాకలో ఉన్నాడు.

అతని కాళ్ళు పట్టుకొని ఏడుస్తూ ఆరవయ్యేళ్ళ రంగనాథం అడుగుతున్నాడు: 'బాబూ, నిజం చెప్పండి—నా కూతు ర్నేం చేశారు ...'

"... ..."

'బాబూ ... దాన్ని అమ్మ పోయి నప్పట్నుంచీ కడుపులో పెట్టుకొని పెంచాను. అది నా ప్రాణం, బాబూ... మీ దగ్గర లక్షణంగా ఉన్నానని అది రాస్తే ఏనుగు నెక్కినంత సంబరపడ్డాను. కాని ... ఇలా అవుతుందని నే ననుకో లేదు. నిజం చెప్పండి. దాన్ని ... దాన్ని మీరు చంపేశారు కదూ ...'

రాఘవరెడ్డి నోట్లో వెలుగుతున్న సిగరెట్టును విసిరి కొట్టాడు.

రంగనాథం షర్టు కాలరు పట్టి పైకెత్తి, 'ఇడియట్! నా దగ్గర కల్ల బొల్లి ఏడ్పులు ఏడుస్తావా ... చెప్పు ... మొన్న ఇక్కడికి రాలేదూ ... రాక్షసి — నా బ్రతుకును సర్వనాశనం చేసింది. దాన్ని ఏం చేసినా పాపం లేదు. చెప్పు, దాన్నెక్కడ దాచావో ... చెప్పకపోతే ఈ రోజు నువ్వు బ్రతకవు."

'బాబూ, భగవంతుని సాక్షిగా చెబు తున్నాను. నాకేమీ తెలియదు.'

రంగనాథం చెంప ఛెళ్ళుమంది. రాఘవరెడ్డి కళ్ళ నిప్పులు కక్కుతున్నట్టు ఎర్రగా జ్యోతుల్లా వెలగ సాగాయి. అతని లోని పశుత్వం విజృంభించింది. అతని రెండు చేతులూ 'నిజం చెప్పు' అంటూ భయంకరంగా రంగనాథం మెడను చుట్టి నొక్కసాగాయి.

ఉన్న శక్తినంతా కూడదీసుకుని ఒక్క తోపు తోశాడు రంగనాథం.

రంగనాథం తోసిన తోపుకి రాఘవ రెడ్డి క్రింద పడ్డాడు. క్రింద పడటంలో అతని తల గుమ్మం దగ్గరున్న రాలికి తగిలింది. తల చిట్లి రక్తం కారసాగింది.''

రాఘవరెడ్డి చెప్పడం ఆపుచేశాడు.

జనార్దన్ ముందుకు వంగి, 'తరవాత' అన్నాడు.

రాఘవరెడ్డి కుర్చీలోంచి పైకి లేచి సిగరెట్టు ముట్టిస్తూ, 'తర్వాతేముంది? చావు బ్రతుకుల మధ్య నున్న రాఘవ రెడ్డిని హాస్పిటల్‌లో చేర్పించి రంగనాథాన్ని పోలీసుల కప్పగిస్తారు ఊర్లోనివాళ్ళు. రంగనాథానికి జైలు శిక్ష పడుతుంది. ఓ నాలుగు నెలలు చావు బ్రతుకుల మధ్య పోరాడి హాస్పిటల్‌నుండి బయటికొస్తాడు రాఘవరెడ్డి.'

'రాఘవరెడ్డికి సుభద్రమీద నిజంగా కసి ఉందంటారా?'

'నిజం చెప్పాలంటే ఆమె ముందర నిలబడగలిగే ధైర్యాన్ని కూడా కోల్పో యాడ తను.''

'మరెందుకు ఆమెను వెదుక్కుంటూ వెళ్ళాడు? ఆమెనేం చెయ్యాలని?'

''ఆమె ఎదిగిన ఎత్తుకు తను ఎదగ లేడు. ఇక చేయగలిగింది ఆమెను తన కన్నా క్రిందికి దించడం. అది ఆమె తన దగ్గరుంటేనే సాధ్యం. మిగిలిన మూడో మార్గం ఆమెను శాశ్వతంగా ఈ లోకానికి దూరం చెయ్యడం.'

'తరవాత ఆమె అతని కగుపి స్తుందా?'

'అగుపించకూడదు. అతనికి ఆమె మీద ఈర్ష్య, ఆమె ఔన్నత్యం మీద ఈర్ష్య. ఈ ఈర్ష్య ప్రేమగా మార డానికి అవకాశం లేక కసిగా మారింది. అందుకే ఆమె వస్తువుల్ని తగులబెట్టాడు. ఆమె తండ్రి రంగనాథం ప్రాణాల్ని తియ్య డానికి ప్రయత్నించాడు. చంపుతా నంటాడు కానీ. ఆమె నిజంగా ఎదుట బడితే పాతాళానికి క్రుంగిపోతాడు.'

'రంగనాథాన్ని ఏం చెయ్యాలి? జైలు నుండి విడుదలైన తరవాత రాఘవరెడ్డిని కలిసేటట్టు చెయ్యవచ్చా?'


'లాభంలేదు ... అసలు సుభద్రను గాని, రంగనాథాన్ని కాని ఎవర్ని చూసినా రాఘవరెడ్డి బ్రతకడం కష్టం. కాబట్టి మళ్ళీ వాళ్ళెవరూ కలిసేటట్టు రాదుడన్నీ. అనవసరంగా కుళ్ళి కుళ్ళి చచ్చిపోతాడు. సుభద్ర ఒక వేళ బ్రతికి ఉన్నా ఆ విషయం రాఘవరెడ్డికి తెలియకూడదు. చచ్చిందేమోనని అతను శాంతిగా బ్రత కాలి. ఆమె ఉందని తెలిస్తే ... అసలు నువ్వా విధంగా డెవలప్ చెయ్యద్దు. ఇప్పుడు చెప్పినంతవరకే ఎక్కడో ఒక చోట ఆపేయ్ ...''

'మంచిపేరు మీరే సజెస్ట్ చెయ్యాలి.'

'గాజు పెంకు.'

* * *

గూర్ఖావాడితో పోట్లాడి లోపలికి ప్రవేశిస్తున్న రంగనాథాన్ని పిట్టగోడ వానుకొని వీథిలోకి చూస్తున్న రాఘవ రెడ్డి కళ్ళు గమనించలేదు. ★



బాటసారి

చిత్రం—వి. వేములు (నాగపూరు—11)